# 75. పొణుకుపాడు

కయిఫియ్యతు మవుంజె పొణుకుపాడు సముతు హవేలీ ముతే తాళ్కూరు
సర్కారు మృత్యుజాంన్నగరు తాలూకె చింత్తపల్లి స్న ౧౧౨౨ ఫసలీ

యీ గ్రామాన్కు పూర్వం నుంచ్చి పొణుకుబాడు అనె పెరు వుంన్నది. పూర్వం కుళోత్తుంగ చోడరాజు శా ౧౦౩౮ శకం (1117 A.D.) లాగాయతు ప్రభుత్వం చెశెటప్పుడు యీ గ్రామాన్కు పశ్చిమ పార్శ్వమంద్దు శివాలయం కట్టించి శివలింగ్గ ప్రతిష్ఠ చెశినారు కాలాంత్తరావస్తచాతను దెవాలయం పడిపోయి లింగ్గమూర్తింన్ని నంద్దీ మాత్రం వుంన్నది.

శా ౧౦౫౬ శకం (1134 A. D.) లాగాయతు గజపతి శింహాసనస్తుడయిన గణపతి మహారాజులుంగ్గారు ప్రభుత్వము చెశెటప్పుడు వీరి దగ్గిర మహాప్రధానులయిన గోపరాజు రాంమన్నగారు శా ౧౦౬౭ శక (1145 A. D.) మంద్దు ప్రభువు దగ్గిర దానంబట్టి సమస్తమయిన నియ్యోగులకు స్తలకరణీకుల్కరణీ మిరాశీలు నింర్ణయించ్చె యడల కౌండిన్యస గోత్రులయిన సంప్పటి వారికి కొంండ్డవీటి శీమ దరోబస్తుకు స్తలకరణీకముంన్ను పొణుకుబాడు వగయిరా కొంన్ని గ్రామాదులకు గ్రామ కరణీకముంన్ను యిచ్చినారు గన్కు వడ్డెరెడ్డి ప్రభుత్వములు శా ౧౩౪౨ శకం (1420 A. D.) వర్కు సదరహి హోదాలు అనుభవిస్తూ వుండ్డిరి

తదనంత్తరం తిరిగి వడ్డెరాజులయిన గజపతివారు ప్రభుత్వాన్కు వచ్చి రాజ్యం చెశె యడల సంప్పటి కోనప్ప స్తలకరణీకపు హోదాలో వుండ్డి గజంతైశ్వర్య సంపన్నుడయి వుండ్డగా గుర్రం బలభద్రయ్య నుదురుబాటి యర్రయ్య అనె వార్లు అగ్నిస్తంభన జలస్తంభన యిత్యాదులు గ్రహించ్చి కోనప్పగారి దగ్గిర చాకిరీ వుండ్డి వొక కాలమంద్దు అప్రమాణంచాతను కుర్రుమద్దుదూశిస్తల కరిణికం హరించ్చినాడు గన్కు తదాది ప్రభృతి సంప్పటి వారు గ్రామ కరణికములో వుండ్డి వుంన్నారు గన్కు యీపొణుకుపాడు వారి కరణీకంలోనె వుంన్నది. శా ౧౫౦౦ శకం (1578 A. D.) వర్కు వడ్డె కంర్నాటక రాజులు ప్రభుత్వములు జరిగిన తర్వాతను మొగలాయీ ప్రభుత్వం వచ్చెగన్కు కొంండ్డవీటి శీమ సముతు బంద్దీలు చెశెప్పుడు యీగ్రామం హవెలీ సముతులో దాఖలు చెసినారు.

స్న ౧౧౨౨ ఫసలీ (1712 A. D.) లో కొంండ్డవీటి ఖిల్లాకు నాయకులయిన కటికినెని వారికి తాళ్కూరు వగైరా మజుకూరు సమెతు యెడు గ్రామాలు ముతాచెశి వాశిరెడ్డి పద్మనాభునింగ్గారి తాలూకాలో పాయకారి చెశినారు గన్కు కొంన్ని దినములు వారు యీగ్రామంలో నివాసంచెశి అనుభవించ్చి పోయినారు. పద్మనాభునింగ్గారు చంద్రమౌళిగారు పెదరామ లింగ్గంన్నగారు నర్సంన్నగ్గారు సూరంన్నగారు చిన నర్సంన్నగారు చినరామలింగంన్నగారు జగ్గయ్యగారు రామంన్నగ్గారు ప్రభుత్వములు చెశిన తర్వాతను రాజా వెంకట్టాద్రి నాయుడు బహదురు గారు ప్రభుత్వం వహించ్చి అధికారం చెస్తూవున్నారు. మజుకూరి మిరాశిదారుడైన పాపరాజు శిద్ధార్థి నామ సంవ్వత్సరములో గ్రామాన్కు తూర్పుపార్శ్వమంద్దు శ్రీఆంజ్జనెయస్వామి వార్కి ఆలయం అట్టించి